మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

www.ntnews.com
/ntdailyonline

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

NAMASTE TELANGANA



తెలంగాణ జలభాండాగారం.. మల్లన్నసాగరం

# పదేండ్లలో ఉమ్మడి పది జిల్లాలకూ నీళ్లు

నా తెలంగాణ కోటి ఎకరాల మాగాణ



**కేసీఆర్ వొచ్చినంక!**

**2014-15నాటికి**

అప్పటి ప్రభుత్వాలు సాగు నీరందించాలని ప్రతిపాదించిన భూమి: 56 లక్షల ఎకరాలు

సాగు నీరిచ్చింది: 22.76 లక్షల ఎకరాలకు

అందులో వరి సాగు: 22 శాతం

రాష్ట్రం ఏర్పడేనాటికి ధాన్యం దిగుబడి: కేవలం 68 లక్షల టన్నులు

**2014-2022 వరకు..**

- సాగునీరివ్వాలని కేసీఆర్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న భూమి: **1.25 కోట్ల ఎకరాలు**
- సాధించిన ఆయకట్టు: **1.12 కోట్ల ఎకరాలు**

- 2022 వరకు పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి, నూతన ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా కొత్తగా సాగులోకి వచ్చిన భూమి: **17.23 లక్షల ఎకరాలు**
- స్థిరీకరికరించిన ఆయకట్టు: **16.17 లక్షల ఎకరాలు**
- మిషన్ కాకతీయ ద్వారా చెరువుల కింద స్థిరీకరించిన పంట భూమి: **15.05 లక్షల ఎకరాలు**
- చిన్నలిఫ్టుల కింద కొత్తగా సాగులోకి వచ్చింది: **1.58 లక్షల ఎకరాలు**
- చిన్నలిఫ్టుల కింద స్థిరీకరించింది: **27,500 ఎకరాలు**
- కేసీఆర్ ప్రభుత్వం పదేండ్ల వ్యవధిలో సాధించిన మొత్తం ఆయకట్టు: **75.10 లక్షల ఎకరాలు**

- ఇవికాక (ఒక బోరు కింద 1.5 ఎకరాల లెక్కన) 30 లక్షల బోర్ల కింద సాగవుతున్న భూమి: **45 లక్షల ఎకరాలు**

- తెలంగాణలోని పంట భూమిలో వరి సాగు వాటా: **63 శాతం**
- ప్రస్తుతం తెలంగాణలో ఉత్పత్తి అవుతున్న ధాన్యం: **3.50 కోట్ల మెట్రిక్ టన్నులు**



గోదావరి.. కృష్ణమ్మ.. తుంగభద్ర జీవనదులు..
మానేరు.. ఆకేరు.. మున్నేరు ఊరూరికీ వాగులు..
కాకతీయులు నిర్మించిన సముద్రాల్లాంటి తటాకాలు..
అయినా నదిగట్టునున్న మడిశెల్కనే తడవదు.
పల్లె గొంతు తడవనే తడవదు.
అయిటి పూనిదంటే మొగులును చూడక తప్పదు.

**ఇదీ 60 ఏండ్ల తెలంగాణం.**
**కాంగ్రెస్ ఏలికల పాప ఫలం.**

కేసీఆర్ స్వరాష్ట్రం తెచ్చిన తర్వాత..
ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టిన పదేండ్లు
పాలించిన తర్వాత తెలంగాణలో ఇప్పుడు
ఏదిక్కు చూసినా జల రాశులే.
అటు భూగర్భం నిండా జలనిధులే.
స్వరాష్ట్రంలో ఏటిఒడ్డునే కాదు..
తెలంగాణ నడిగడ్డపైన.. ఆదిలాబాద్ పటార్లపైన..
నల్లగొండ గుట్టలపైన.. ఖమ్మం మెట్టుపైన..
ఎర్ర శెల్కల్లో.. నల్ల రేగళ్లల్లో.. ఎడారి భూముల్లో..
మొత్తంగా ఉమ్మడి పది జిల్లాల్లో.. నలు మూలల్లో జలసవ్వళ్లు..
ఊరూరా ఊట చెలిమెలు.. ఒకనాటి కరువు సీమల్లోనూ
కనుచూపుమేర పచ్చని పంటలు.. విరబూసి నవ్వుతున్న పత్తిపూలు..
పాలుపోసుకుంటున్న కంకులు.. ఇదీ కేసీఆర్

**ఇదీ పదేండ్ల తెలంగాణ సాధించిన జల విజయం.**
**కేసీఆర్ జల విన్యాస ఫలం.. ఫలితం.**
**మన తెలంగాణ కోటి ఎకరాల మాగాణ.**

## ఉమ్మడి నిజామాబాద్



ఎస్ఆర్ఎస్పీ పునరుజ్జీవ ప్రాజెక్ట్

1

2013-14 నాటికి సాగునీరిచ్చింది: 4,28,888 ఎకరాలకు
వరి ధాన్యం దిగుబడి: 2,62,787 టన్నులు

2022-23 నాటికి సాగునీరిస్తున్నది: **10,25,232 లక్షల ఎకరాలు**
వరి ధాన్యం దిగుబడి: **27,61,659 టన్నులు**

## ఉమ్మడి వరంగల్



సమ్మక్క బరాజ్

2

2013-14 నాటికి సాగునీరిచ్చింది: 4,43,123 ఎకరాలకు
నాడు వరి దిగుబడి: 5,72,942 టన్నులు

2022-23 నాటికి సాగునీరిస్తున్నది: **8,96,789 ఎకరాలు**
వరి ధాన్యం దిగుబడి: **25,82,372 టన్నులు**

## ఉమ్మడి నల్లగొండ



పానగల్ - ఉదయ సముద్రం

3

2014-15 నాటికి సాగునీరిచ్చింది: 7,50,623 ఎకరాలకు
వరి ధాన్యం దిగుబడి: 6,20,453 టన్నులు

2022-23 నాటికి సాగునీరిస్తున్నది: **13,42,441 ఎకరాలు**
వరి ధాన్యం దిగుబడి: **44,60,064 టన్నులు**

## ఉమ్మడి మెదక్



రంగనాయక సాగర్

4

2014-15నాటికి సాగునీరిచ్చింది: 2,43,303 ఎకరాలకు
వరి ధాన్యం దిగుబడి: 2,39, 779 టన్నులు

2022-23 నాటికి సాగునీరిస్తున్నది: **7,99,219 ఎకరాలు**
వరి ధాన్యం దిగుబడి: **24,99,629 టన్నులు**



## బోరుబావులే మేజర్ ప్రాజెక్టు

తెలంగాణ ఏర్పాటు నాటికి రాష్ట్రంలో మొత్తం సాగయిన భూమిలో 74 శాతం మేరకు బోరుబావుల కిందే ఉండేది. కాలువల కింద 15 శాతం, చెరువులు, ఇతర వనరుల కింద 11 శాతం మాత్రమే సాగయ్యేది. సమైక్య పాలకులు ప్రాజెక్టులు కట్టకపోవడం, చెరువులను విస్మరించడం మూలంగా భూగర్భజలాలు అడుగంటి పోవడం, కరెంటు కోతలతో యావత్ తెలంగాణ వ్యవసాయరంగం సంక్షోభానికి గురైంది. పదుల సంఖ్యలో, వందల ఫీట్లలో బోర్లు వేయడం, నీటి ఊటలేక అవి ఫెయిల్ అవడం పరిపాటిగా మారింది. నీరున్న చోటైనా బావుల ద్వారా సాగుచేద్దామంటే కరెంటు ఉండదు. ఏ అర్ధ రాత్రి వస్తుందో? ఎన్ని గంటలు ఉంటుందో? ఎప్పుడు పోతుందో? తెలియదు. రాష్ట్ర ఏర్పాటు నాటికి తెలంగాణవ్యాప్తంగా దాదాపు 20 లక్షల బోరుబావులుండగా వాటికింద సాగయింది మాత్రం 23 లక్షల ఎకరాలు మాత్రమే. అది కూడా ఎప్పుడూ స్థిరంగా ఉన్నది లేదు. వానలు పడినా ఎండి పోవాల్సిన దుస్థితి.

స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న బహుముఖ జలసంరక్షణ చర్యల ఫలితంగా బోరుబావుల కింద వ్యవసాయం పండుగలా మారింది. మిషన్‌కాకతీయ, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, ప్రాజెక్టులతో చెరువుల అనుసంధానం ఫలితంగా తెలంగాణ అంతటా భూగర్భజలాలు గణనీయంగా పెరిగాయి. అదే సమయంలో ప్రభుత్వం ఉచితంగా 24 గంటలపాటు నాణ్యమైన కరెంటును అందిస్తుండటంతో బోర్లు నిండుగా ధారెత్తిపోస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 1.10 కోట్ల ఎకరాలు సాగవుతుండగా, అందులో దాదాపు 45 లక్షల ఎకరాలు 30 లక్షల బోర్ల కిందనే సాగవుతున్నది.

## ఉమ్మడి ఆదిలాబాద్



ఛనాకా - కొరాటా

5

2013-14 నాటికి సాగునీరిచ్చింది: 1,39,169ఎకరాలకు
వరిధాన్యం దిగుబడి: 1,51,596 టన్నులు

2022-23 నాటికి సాగునీరిస్తున్నది: **8,00,805 లక్షల ఎకరాలకు**
వరి ధాన్యం దిగుబడి: **8,18,215 టన్నులు**

## ఉమ్మడి కరీంనగర్



మిడ్ మానేరు

6

2013-14 నాటికి సాగు నీరిచ్చింది: 4,63,211 ఎకరాలకు
వరి ధాన్యం దిగుబడి: 5, 53,962 టన్నులు

2022-23 నాటికి సాగు నీరిస్తున్నది: **12,61,214 ఎకరాల కు**
వరి ధాన్యం దిగుబడి: **35,10,573 టన్నులు**

## ఉమ్మడి ఖమ్మం



భక్త రామదాసు ప్రాజెక్టు

7

2013-14 నాటికి సాగునీరిచ్చింది: 2,53,300 ఎకరాలకు
వరి ధాన్యం దిగుబడి: 3,69,342 టన్నులు

2022-23 నాటికి సాగునీరిస్తున్నది: **3,95,055 ఎకరాలు**
వరి ధాన్యం దిగుబడి: **10,69,536 టన్నులు**



పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన నార్లాపూర్ రిజర్వాయర్

## ఉమ్మడి మహబూబ్‌నగర్

8

2014-15నాటి సాగునీరిచ్చింది: 2.23 లక్షల ఎకరాలకు
వరి దిగుబడి: 2,15,022 టన్నులు

2022-23 నాటికి సాగునీరిస్తున్నది: **9,58,681 ఎకరాలు**
వరి ధాన్యం దిగుబడి: **19,29,743 టన్నులు**


## ఉమ్మడి రంగారెడ్డి

9

2014-15 నాటికి సాగునీరిచ్చింది: 1,02,374 ఎకరాలకు
ధాన్యం దిగుబడి: 61,406 టన్నులు

2022-23 నాటికి సాగునీరిస్తున్నది: **2,44,420 ఎకరాలు**
వరి ధాన్యం దిగుబడి: **5,86,273 టన్నులు**

## ఉమ్మడి హైదరాబాద్



మిషన్ భగీరథ ఇన్‌టేక్ వెల్

10

ఆయకట్టు లేదు..
ప్రతిపాదిత ప్రాజెక్టు: తాగునీటి కోసం..
కాళేశ్వరం ద్వారా హైదరాబాద్ సిటీకి 30టీఎంసీల తాగునీరు.
పరిశ్రమల కోసం 16 టీఎంసీలు
పూడిక తీసిన చెరువులు: 156